బాచుపల్లి మమత ఆస్పత్రి వద్ద నిరసనలో పాల్గొన్న వైద్యులు





ఐఎంఏ కొంపల్లి ఆధ్వర్యంలో సుచిత్రలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యులు

వైద్యాగ్రహం

కోల్‌కతా ఆర్‌జీ కార్‌ ఆస్పత్రి ఘటనపై నిరసన జ్వాలలు!

- ఐఎంఏ పిలుపు మేరకు వైద్యులు, సిబ్బంది భారీ ర్యాలీలు
- అత్యవసర వైద్య సేవలను బహిష్కరించిన వైద్యులు
- ఆస్పత్రులను సేఫ్‌ జోన్లుగా ప్రకటించాలని డిమాండ్‌
- ఆస్పత్రుల్లో ఇబ్బందులు ఎదుర్కొన్న ఓపీ రోగులు



కుత్బుల్లాపూర్‌: కోల్‌కతాలో పీజీ వైద్య విద్యార్థినిపై అత్యాచారం, హత్య ఘటనకు పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని... ఆ రాష్ట్ర వైద్యారోగ్య శాఖమంత్రిగా ఉన్న సీఎం మమత బెనర్జీ దీనిపై ఉన్నతస్థాయి విచారణ చేపట్టి భవిష్యత్‌లో మహిళలు, విద్యార్థులపై అత్యాచార ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్‌ చేస్తూ శనివారం కొంపల్లి ఐఎంఏ ఆధ్వర్యంలో వైద్యులు నిరసన ర్యాలీ నిర్వహించారు. సుచిత్ర నుంచి జీడిమెట్ల మహాత్మా గాంధీ విగ్రహం వరకు చేపటిన ర్యాలీలో వైద్యులు ఎం.ఎస్‌.రెడ్డి, వెంకటేశ్వర్లు, శరత్‌చంద్ర, వంశీ కుంబులే, హరికృష్ణలు మాట్లాడుతూ... ప్రజలకు వైద్య సేవలు అందించే వైద్యుల పట్ల ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవడంతో విద్యార్థుల్లో ఆందోళన వ్యక్తం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా కఠిన చట్టాలను అమలు చేయాలన్నారు. నిందితులకు ఉరి శిక్ష విధించాలని డిమాండ్‌ చేశారు.

◆ బాచుపల్లిలోని మమత ఆస్పత్రి వైద్యులు, వైద్య విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ న్యాయం చేయాలని డిమాండ్‌ చేశారు. అదే విధంగా దుండిగల్‌లోని అరుంధతి ఆస్పత్రి, సూరారంలోని మల్లారెడ్డి ఆస్పత్రి వద్ద వైద్యులు తమ నిరసన గళాన్ని వినిపించారు. నిందితులను శిక్షించి పీజీ వైద్య విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలన్నారు.

నిలిచిపోయిన ఓపీ సేవలు.. ఇబ్బంది పడ్డ జనం..

శనివారం ఉదయం 6 గంటల నుంచి ఆదివారం ఉదయం 6 గంటల వరకు వైద్యులు చేపట్టిన నిరసనలతో పలు ఆస్పత్రుల్లో ఓపీ సేవలు నిలిచిపోయాయి. దీంతో ఆయా ఆస్పత్రుల వద్ద వివిధ ఆరోగ్య సమస్యలతో బాధ పడుతున్న వారు గంటల తరబడి క్యూలైన్లలో నిలబడాల్సి వచ్చింది. ఆదివారం వరకు ఓపీ సేవలు ఉండవని వైద్యులు తెలపడంతో రోగులు ఇళ్లకు వెనుదిరిగారు.





సూరారం మల్లారెడ్డి ఆస్పత్రి ఎదుట వైద్య విద్యార్థుల నిరసన



గండిమైసమ్మలో నిరసన తెలుపుతున్న అరుంధతి ఆస్పత్రి వైద్యులు



నిందితులను కఠినంగా శిక్షించాలని కోరుతూ బ్యానర్లు ప్రదర్శిస్తున్న వైద్యులు

ఆర్థిక సేవా రంగంలో ఐడీబీఐది అగ్రస్థానం

బ్యాంకు డిప్యూటీ ఎండీ సుమిత్‌

లక్డీకాపూల్‌: గృహ, తనఖా రుణాల విభాగంలో పబ్లిక్‌, ఆర్థిక సేవలు అందించడంలో ఐడీబీఐ బ్యాంకుది అగ్రస్థానమని బ్యాంక్‌ డిప్యూటీ ఎండీ సుమిత్‌ ఫక్కా అన్నారు. శనివారం కుత్బుల్లాపూర్‌లో ఐడీబీఐ బ్యాంక్‌ నూతన బ్రాంచ్‌ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సుమిత్‌ మాట్లాడుతూ.. దీంతో నగరంలో నాలుగు రిటైల్‌ అసెట్‌ సెంటర్లు ఏర్పడ్డాయని పేర్కొన్నారు. కొత్తగా ఏర్పాటు చేసిన ఈ సెంటర్‌ గృహ రుణాలు, తనఖా రుణాల విషయంలో తమ బ్యాంక్‌ ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించిందన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్‌ ఎగ్జిక్యూటివ్‌ డైరెక్టర్‌, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల సీజీఎం డాక్టర్‌ కుమార్‌ నీల్‌ లోహిత్‌, జోనల్‌ హెడ్‌ శరత్కామత్‌, జనరల్‌ మేనేజర్‌, సీనియర్‌ రీజినల్‌ హెడ్‌ (ఎస్‌ఆర్‌ఏ) డి.సంతోష్‌ కుమార్‌ తదితరులు పాల్గొన్నారు.



కుత్బుల్లాపూర్‌లో ఐడీబీఐ బ్యాంక్‌ నూతన బ్రాంచ్‌ను ప్రారంభిస్తున్న సుమిత్‌ ఫక్కా

మేయర్‌కు బోనాల ఆహ్వానం



మేయర్‌ నీలారెడ్డి దంపతులను బోనాల పండుగకు ఆహ్వానిస్తున్న దృశ్యం

నిజాంపేట్‌: బోనాల పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబంగా నిలుస్తుందని నిజాంపేట్‌ మేయర్‌ కొలన్‌ నీలారెడ్డి అన్నారు. శనివారం నిజాంపేట్‌ కార్పొరేషన్‌ 15వ డివిజన్‌ కార్పొరేటర్‌ గాజుల సుజాత, రాజీవ్‌గాంధీనగర్‌ వాసులు మేయర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈనెల 18న జరిగే బోనాల ఉత్సవాల్లో పాల్గొనాలని మేయర్‌కు ఆహ్వాన పత్రికను అందజేశారు.

బాచుపల్లి సీఐ ఉపేందర్‌కు అభినందనలు

నిజాంపేట్‌: కీలక కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా చేసి ప్రభుత్వ సలహాదారు వేముల నరేందర్‌రెడ్డి చేతుల మీదుగా విశిష్ట సేవా పురస్కారం అందుకున్న బాచుపల్లి సీఐ ఉపేందర్‌కు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. శనివారం ఆశాజ్యోతి నెట్‌వర్కింగ్‌ అధ్యక్షురాలు మాల్యాల రమణి, సత్యనారాయణ కొల్లి, సీఐ ఉపేందర్‌కు శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించారు.



బాచుపల్లి సీఐ ఉపేందర్‌ను సత్కరిస్తున్న మల్యాల రమణి, సత్యనారాయణ

బీసీ కుల గణన చేపట్టాలి



మాట్లాడుతున్న తెలంగాణ బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఆరే మహేందర్‌

కుత్బుల్లాపూర్‌: కాంగ్రెస్‌ ప్రభుత్వం బీసీ డిక్లరేషన్‌ అమలుతో పాటు కుల గణన చేపట్టాలని తెలంగాణ బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు ఆరే మహేందర్‌ డిమాండ్‌ చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ సభలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచుతామని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలలు కావస్తున్నా ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా బీసీ కుల గణనను వెంటనే చేపట్టి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు న్యాయం చేయాలన్నారు. సమావేశంలో సంఘం గ్రేటర్‌ హైదరాబాద్‌ అధ్యక్షులు మేడవరపు రాజేష్‌కుమార్‌, కోఆర్డినేటర్‌ దశరథం తదితరులు పాల్గొన్నారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

దుండిగల్‌: రానున్న వారం రోజుల్లో వర్షపాతం తీవ్రం కానున్న నేపథ్యంలో అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని దుండిగల్‌ మున్సిపల్‌ కమిషనర్‌ సత్యనారాయణ అన్నారు. శనివారం మున్సిపల్‌ కార్యాలయంలో 'మాన్‌సూన్‌' పై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శిథిలావస్థలో ఉన్న మ్యాన్‌హోల్‌ మూతలను మార్చాలని, రోడ్లపై గుంతలు ఏర్పడకుండా రెడిమిక్స్‌ ద్వారా గుంతలను పూడ్చాలని, లో తట్టు ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. దోమలు ప్రబలకుండా ఫాగింగ్‌ చేయాలని, యాంటీ లార్వా స్ప్రే చేయాలన్నారు. ముఖ్యంగా మున్సిపల్‌ కార్యాలయంలో 24 గంటలు మాన్‌సూన్‌ హెల్ప్‌ డెస్క్‌ పనిచేస్తుందని, ఎవరైనా ఫిర్యాదుల కోసం నెంబర్‌ 9542715377కు ఫోన్‌ చేయాలని కోరారు. సమావేశంలో మున్సిపల్‌ మేనేజర్‌ ఎస్‌ సునంద, ఎన్విరాన్మెంట్‌ ఇంజినీర్‌ పి సాత్విక్‌, వార్డు అధికారులు, మున్సిపల్‌ సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న కమిషనర్‌ సత్యనారాయణ

సమస్యలు పరిష్కరించాలని కార్పొరేటర్‌కు వినతి

జగద్గిరిగుట్ట: సమస్యలను లేని డివిజన్‌గా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని కార్పొరేటర్‌ జగన్‌ అన్నారు. వాంబే కాలనీకి చెందిన నివాసితులు శనివారం తాము ఎదుర్కొంటున్న సమస్యలపై కార్పొరేటర్‌కు వినతి పత్రం అందజేశారు. రోడ్లు, డ్రైనేజీ, నీటి సమస్యలతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయడానికి ప్రయత్నిస్తానని కార్పొరేటర్‌ వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీసెల్‌ అధ్యక్షుడు విట్టల్‌ ముదిరాజు, ఎస్సీ సెల్‌ అధ్యక్షుడు సీహెచ్‌ దాసు, కాలనీవాసులు పాల్గొన్నారు.

గుట్టు చప్పుడు కాకుండా హాష్‌ ఆయిల్‌ విక్రయాలు

- నిందితుడిని అరెస్టు చేసిన నార్కొటిక్‌, బాలానగర్‌ పోలీసులు
- గంజాయి, హాష్‌ ఆయిల్‌ విక్రయిస్తే ఫో.నం.87126 71111కు తెలపండి

జీడిమెట్ల: గుట్టు చప్పుడు కాకుండా హాష్‌ ఆయిల్‌ (గంజాయి ఆయిల్‌)ను విక్రయిస్తున్న ఓ వ్యక్తిని తెలంగాణ నార్కొటిక్‌, బాలానగర్‌ పోలీసులు సంయుక్తంగా దాడి చేసి పట్టుకున్నారు. శనివారం బాలానగర్‌లోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నార్కొటిక్స్‌ ఎస్పీ సీతారాం, డీఎస్పీ శ్రీధర్‌, బాలానగర్‌ ఏసీపీ హనుమంతారావులతో కలిసి డీసీపీ కె.సురేష్‌కుమార్‌ వివరాలను వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌ రాష్ట్రం శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం మంచాలపేట్‌ గ్రామానికి చెందిన అల్లా సింహాచలం అలియాస్‌ సాయి(27) రెండు సంవత్సరాల క్రితం బతకుదెరువు కోసం నగరానికి వలసవచ్చారు. చింతల్‌ పద్మానగర్‌ ఫేజ్‌-1లో నివాసం ఉంటున్నాడు. సింహాచలం ఏపీలోని అల్లూరి జిల్లా చింతపల్లిలో కొంతమంది నుంచి లీటర్‌ హాష్‌ ఆయిల్‌ను రూ.లక్షకు కొనుగోలు చేసి నగరంలో 5గ్రాముల డబ్బాలలో నింపుతూ రూ.3 – 4వేలకు విక్రయిస్తున్నాడు.

1291గ్రాముల హాష్‌ ఆయిల్‌ను స్వాధీనం..

◆ విశ్వసనీయ సమాచారం అందుకున్న నార్కొటిక్‌, బాలానగర్‌ పోలీసులు శనివారం తెల్లవారుజామున సింహాచలం ఉంటున్న ఇంటిపై దాడి చేశారు. అక్కడ సింహాచలంతో పాటు రూ.10.32లక్షల విలువ చేసే 1291గ్రాముల హాష్‌ ఆయిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం సింహాచలాన్ని స్టేషన్‌కు తరలించి వివరాలు సేకరించారు. పోలీసుల విచారణలో అల్లూరి జిల్లాకు చెందిన 7గురు వ్యక్తులు హరీష్‌, సురేష్‌, దేవ, దినేష్‌, పండు, రాజు, రాముల నుంచి సింహాచలం హాష్‌ ఆయిల్‌ కొనుగోలు చేసినట్లు తెలుసుకున్నారు. అనంతరం ఆయిల్‌ను హైదరాబాద్‌లోని అఖిల్‌, అజయ్‌, షకీల్‌, అభిషేక్‌లకు విక్రయిస్తున్నట్లు వాంగ్మూలం తీసుకున్నారు.

పరారీలో ఏడుగురు నిందితులు...

◆ సింహాచలంతో పాటు హాష్‌ ఆయిల్‌ను విక్రయిస్తున్న ఎస్‌ఆర్‌ నాయక్‌నగర్‌కు చెందిన మరో వ్యక్తి బండారి పవన్‌రాజ్‌, అల్లూరి జిల్లాలో యాష్‌ అయిల్‌ను విక్రయించే ఏడుగురు నిందితులు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించిన నార్కొటిక్‌ ఇన్‌స్పెక్టర్‌ డి.సంతోష్‌కుమార్‌, బాలానగర్‌ ఇన్‌స్పెక్టర్‌ పి.నవీన్‌కుమార్‌, నార్కొటిక్‌ ఎస్సై సీహెచ్‌ రామ్‌నారాయణ, బాలానగర్‌ ఎస్సై వెంకటేష్‌లను డీసీపీ సురేష్‌కుమార్‌ అభినందించారు. మీ చుట్టు పక్కల గంజాయి, హాష్‌ ఆయిల్‌ విక్రయించే వారు ఉంటే ఫోన్‌ నం .87126 71111కు లేదా 100కు సమాచారం అందించాలని డీసీపీ తెలిపారు.



వివరాలు వెల్లడిస్తున్న బాలానగర్‌ డీసీపీ కె.సురేష్‌ కుమార్‌

వీరస్వామినగర్‌ కమాన్‌ నిర్మాణ పనులు ప్రారంభం

కుత్బుల్లాపూర్‌: జీడిమెట్ల డివిజన్‌ పరిధిలోని వీరస్వామినగర్‌లో సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్మించనున్న కమాన్‌ను రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షుడు కేఎం ప్రతీప్‌ శంకుస్థాపన చేశారు. వాహనదారులు, స్థానికులకు ఇబ్బందులు తలెత్తకుండా కమాన్‌ను నిర్మించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూన రాంచందర్‌గౌడ్‌, రాజ్‌కుమార్‌ గౌడ్‌, వీరస్వామి నగర్‌ సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఎల్‌.శ్రీనివాస్‌, ఉపాధ్యక్షుడు అప్పలనాయుడు, సలహాదారులు సత్యనారాయణ, కోశాధికారి జి.రామన్న, బస్తీవాసులు పి.జయమ్మరెడ్డి, మహ్మద్‌ ముస్తఫా, ఎస్‌ఎంటీ సింగ్‌ పాల్గొన్నారు.



పాపన్నగౌడ్‌ జయంతి.. ఈత మొక్కలు నాటి

కుత్బుల్లాపూర్‌: సర్దార్‌ సర్వాయి పాపన్నగౌడ్‌ జయంతిని పురస్కరించుకుని శనివారం కొంపల్లి గౌడ సంఘం ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. మేడ్చల్‌ జిల్లా ఎక్సైజ్‌ సూపరింటెండెంట్‌ ఫసీయుద్దీన్‌, సీఐ యాదయ్య, పేట్‌బషీరాబాద్‌ సీఐ విజయవర్ధన్‌లు ముఖ్య అతిథులుగా హాజరై ఈత చెట్లను నాటారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ మొగలులు, నిజాం నవాబులను ఒంటిచేత్తో గడగడలాడించిన ధీరుడు సర్వాయి పాపన్న అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు కృష్ణగౌడ్‌, నాయకులు ప్రశాంత్‌గౌడ్‌, కుమార్‌గౌడ్‌, లక్ష్మణ్‌గౌడ్‌లు పాల్గొన్నారు.



కొంపల్లి గౌడ సంఘం ఆధ్వర్యంలో ఈత మొక్కలు నాటిన దృశ్యం

జంట సర్కిళ్ల పరిధిలో ఏఎంహెచ్‌ఓల బదిలీలు

కుత్బుల్లాపూర్‌: గాజులరామారం, కుత్బుల్లాపూర్‌ జంట సర్కిళ్ల ఏఎంహెచ్‌ఓలు బదిలీపై వెళ్లారు. శనివారం ఈ మేరకు జీహెచ్‌ఎంసీ కమిషనర్‌ బదిలీ ఉత్తర్వులు జారీ చేశారు. కుత్బుల్లాపూర్‌ సర్కిల్‌ ఏఎంహెచ్‌ఓగా పని చేస్తున్న పి.భార్గవ్‌నారాయణ స్థానంలో యూసూఫ్‌గూడ సర్కిల్‌కు చెందిన ఎం. కవిత బాధ్యతలు చేపట్టనున్నారు. అదే విధంగా గాజులరామారం సర్కిల్‌ ఏఎంహెచ్‌ఓ చంద్రశేఖర్‌ బదిలీ కాగా ఆయన స్థానంలో కూకట్‌పల్లి సర్కిల్‌కు చెందిన బి.మమత ఇక్కడికి బదిలీపై రానున్నారు.

ఫెన్సింగ్‌ ఏర్పాటు చేయాలి



నిజాంపేట్‌: ప్రగతి నగర్‌ సర్వే నెంబరు 134లోని ఎర్రకుంట చెరువు చుట్టూ ఫెన్సింగ్‌ ఏర్పాటు చేసి పరిరక్షించాలని బీజేపీ నాయకుడు ఆకుల సతీష్‌ డిమాండ్‌ చేశారు. ఈ మేరకు శనివారం జీపీఆర్‌, లెజెండ్‌ కాలనీ వాసుల ఆధ్వర్యంలో బాచుపల్లి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. ఎర్రకుంట చెరువును తమకు దత్తత ఇస్తే చెరువు చుట్టు ఫెన్సింగ్‌ వేయడంతో పాటు వాకింగ్‌ ట్రాక్‌ ఏర్పాటు చేస్తామన్నారు. భవిష్యత్‌లో ఆక్రమణలకు చోటు చేసుకోకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అమలేశ్వరి, గొల్ల కృష్ణ, ఎల్ల స్వామి, అరుణ్‌రావు, ఈశ్వర్‌ రెడ్డి, ముఖేష్‌, శ్రీకాంత్‌, రమణారెడ్డి, గురునాథ్‌ రెడ్డి, శ్యామ్‌, రాఖేష్‌, తిరుపతిరెడ్డి, అనీష్‌, సూరజ్‌ తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్‌తో భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దు

మేడ్చల్‌ డీసీపీ కోటిరెడ్డి



డీసీపీకి మెమోంటోను అందజేస్తున్న కళాశాల యాజమాన్యం

కుత్బుల్లాపూర్‌: డ్రగ్స్‌ పెనుభూతాన్ని కూకటి వేళ్లతో పెకిలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని, విద్యార్థులు డ్రగ్స్‌కు బానిసలై తమ బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని మేడ్చల్‌ డీసీపీ కోటిరెడ్డి అన్నారు. శనివారం మల్లారెడ్డి మహిళా ఇంజినీరింగ్‌ కళాశాలలో యాంటీ డ్రగ్స్‌ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వినోదానికో, స్నేహితుల ప్రోద్బలంతోనే చాలా మంది డ్రగ్స్‌కు అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. డ్రగ్స్‌ వాడుతున్న వారితో పాటు విక్రయదారులు సైతం నేరస్తులేనన్నారు. ఎవరైనా డ్రగ్స్‌ విక్రయిస్తున్నట్లు తెలిస్తే వెంటనే తమకు సమాచారం అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో పేట్‌బషీరాబాద్‌ ఏసీపీ రాములు, సీఐ విజయవర్ధన్‌, ఎస్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

కుట్టుమిషన్ల అందజేత



మహిళలకు కుట్టు మిషన్‌లు అందజేస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్‌

కుత్బుల్లాపూర్‌: కేఎం పాండు 79వ జయంతిని సందర్భంగా చింతల్‌ ప్రధాన రహదారిలోని ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే వివేకానంద్‌ స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పూలమాల వేసి నివాళి అర్పించారు. కేఎం.పాండు మెమోరియల్‌ ట్రస్ట్‌ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇందిరాగాంధీ ప్రభుత్వ హయాంలో కుత్బుల్లాపూర్‌ మున్సిపల్‌ చైర్మన్‌గా ఉన్న పాండు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి జీడిమెట్ల పారిశ్రామిక వాడ ఏర్పాటుకు రూపకల్పన చేసి అభివృద్ధి చేశారన్నారు. ఆయన ఆశయ సాధనలో భాగంగానే కుత్బుల్లాపూర్‌లో ప్రభుత్వ ఒకేషనల్‌ కాలేజీ ఏర్పాటు చేశామని, త్వరలోనే డిగ్రీ కళాశాలను కూడా ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్‌, కాంగ్రెస్‌, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వీధి కుక్కలను పట్టుకుని బ్లూక్రాస్‌కు అప్పగింత



వీధి కుక్కలను పడుతున్న మున్సిపల్‌ సిబ్బంది

దుండిగల్‌: వీధి కుక్కల బెడదను తగ్గించడానికి భాగంగా దుండిగల్‌ మున్సిపల్‌ పరిధిలోని పలు ప్రాంతాల్లో వీధి కుక్కలను పట్టుకున్నారు. వీధి కుక్కలతో ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు ఇటీవల ఫిర్యాదులు చేశారు. ఇందులో భాగంగా బ్లూ క్రాస్‌ సొసైటీ సౌజన్యంతో మున్సిపల్‌ సిబ్బంది 12 కుక్కలను పట్టుకుని వారికి అప్పగించారు. వీధి కుక్కలను తీసుకెళ్లి పిల్లలు పుట్టకుండా ఆపరేషన్‌ చేసి యాంటీ రేబీస్‌ టీకా వేసి సుదూర ప్రాంతాల్లో విడిచి పెడతామని కమిషనర్‌ సత్యనారాయణ తెలిపారు.

ఘనంగా శివాజీరాజు జన్మదిన వేడుకలు



శివాజీ రాజును సత్కరిస్తున్న మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌

కుత్బుల్లాపూర్‌: కుత్బుల్లాపూర్‌ బీజేపీ కో-కన్వీనర్‌ పొత్తూరి శివాజీరాజు జన్మదిన వేడుకలు కొంపల్లి మున్సిపాలిటీలో ఘనంగా నిర్వహించారు. మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌ ముఖ్యఅతిథిగా హాజరై ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రూరల్‌ జిల్లా అధ్యక్షుడు విక్రమ్‌రెడ్డి, కుత్బుల్లాపూర్‌ కన్వీనర్‌ శేఖర్‌యాదవ్‌, కార్పొరేటర్‌ రావుల శేషగిరి, కౌన్సిలర్లు రాజిరెడ్డి, మల్లికార్జున్‌, జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి సతీష్‌సాగర్‌, సెన్సార్‌ బోర్డు సభ్యురాలు సరితారావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.